నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | అక్టోబర్ 07. 2024 | www.navatelangana.com

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి

• ఎమ్మెల్యే యెన్నం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హన్వాడ మండలం, ఇబ్రహీంబాద్‌కు చెందిన మత్స్యకారుల సంఘం సభ్యులు సోమవారం హేమ సముద్రంలో చేపలు విడిచే కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మత్స్యకారులు చెరువులు నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, వారికి భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే చెరువులు కాపాడుకోవాలని అయన సూచించారు. అనంతరం వారు ఎమ్మెల్యేని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కె.వెంకటయ్య, సభ్యులు ఎర్ర వెంకటయ్య, పి.వెంకటయ్య, ఒన్నాడ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలను సెకండ్ సిటిజన్స్ చేసేందుకు మోడీ కుట్రలు

• పౌర హక్కులకు ఉరితాళ్ళు బిగిస్తున్న కేంద్రం.
• మధిహురుల్ రెహమాన్ షేర్వానీ సాబ్ అలిగాట్



యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్సలర్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన సమైక్యత కలిగిన భారత దేశంలో మతోన్మాదం మోడీ ప్రభుత్వం ముస్లిం క్రిస్టియన్ బౌద్ధ జైన తదితర మైనార్టీ వర్గాల ప్రజలను సెకండ్ సిటిజన్స్‌గా మార్చే కుట్రలు చేస్తుందని అలీగడ్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స లర్, ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ జాతీయ గౌరవాధ్యక్షులు మధిహురుల్ రెహమాన్ షేర్వానీ సాబ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో ఆల్ ఇండియా తంజీ మే ఇన్సాఫ్ జాతీయ సమితి సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మధిహురుల్ రెహమాన్ షేర్వానీ సాబ్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత చందసవాద విధానాలను వేగంగా రాజకీయ ప్రభుత్వ రంగాల్లో విస్తరింపజేసి మత ప్రాతిపదికన ప్రజలను విభజిస్తూ మత ఘర్షణలకు, సంఘొ పరివార్ శక్తులకు ఆజ్యం పోస్తున్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగ పీఠిక కల్పించిన పౌర హక్కులను కాలరాస్తూ రాజ్యాంగానికి గురి తాళ్ళ పేనుతూ దేశ సమగ్రతను,ఔనత్యాన్ని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వ పాలన విధానాలు కొనసాగిస్తున్నారని అన్నారు. మోడీ సర్కార్ అధికార మదంతో ప్రజాస్వామిక గొంతులు నొక్కుతూ ప్రశ్నించిన వారిపై దాడులు హత్యలు కుట్ర కేసుల పరంపర ఒడిని కొనసాగిస్తుందని అన్నారు. సవరణల పేరుతో ఒక్కొక్కటిగా సమూలంగా ప్రక్షాళన చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా మార్చుకుంటూ దేశ సంపదను కొల్లగొడుతూ,ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తంగా మారుస్తుందని ఆరోపించారు. బీజేపీ పదేళ్ల పాలన కార్పొరేటు బడా బాబులకు సంక్షేమం, పేద బడుగు బలహీన మైనార్టీ సామాజిక వర్గాల ప్రజలకు సంక్షోభం దిశగా కొనసాగిందన్నారు.మతతత్వ నయాఉదారవాద పాలసీలతో లౌకిక వ్యవస్థ ప్రమాదంలో పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధనకై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా తంజీ మే ఇన్సాఫ్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అయూబ్ అలీ ఖాన్, జాతీయ నాయకులు ఇర్ఫాన్ అలం, ఇస్లాముద్దీన్,షేకిబుల్ రహమాన్, నవాబ్ షాప్, నూరినిసాన్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్,అధ్యక్షులు మునీర్ పటేల్, సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.పరమేశ్వర్ గౌడ్,పి.సురేష్,డి రాము, చాంద్ భాషా, సత్యనారాయణ రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు వైద్య సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

• కాంట్రాక్ట్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ కోశాధికారి కిరణ్ కుమార్

నవతెలంగాణ మిడ్జిల్

కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ఆకవీటి కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ ఆశన్న కుటుంబాన్ని ఆదివారం హెల్త్ వైద్య సిబ్బంది పరా మర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పక్షాన ఆశన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ51వేల 111 ను ఆయన కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తూ అనేకమంది ఉద్యోగులు తనువు చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విధి నిర్వహణలో ఉండగానే అనేకమంది చనిపోవడం బాధాకరమైన విషయం అన్నారు. గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ స్టేట్ గా పనిచేసి మృతి చెందిన ఆశన్న కుటుంబంలో ని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.తోటి హెల్త్ అసిస్టెంట్ అకారాలు మరణం పొందారని అడగగానే సహకరించిన తోటి ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .ఆశన్న కుటుంబానికి హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ పక్షా న తమ వంతు ఆర్థిక సాయం అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా, హెల్త్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ,దేవయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభం

నవ తెలంగాణ మహబూబ్‌నగర్



మహబూబ్ నగర్ పురపాలక సంఘం పరిధిలోని (వార్డు నెంబర్ 3 ,4) పవనపుత్ర కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. కాలనీలో కొలువైన శ్రీ అభయా ంజనేయ స్వామి దేవాలయంలో ఆయన అభయాంజనేయ స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మలు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్స్,రామాంజనేయులు, యాదమ్మ హనుమంతు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,, శివశంకర్, మహిళలు ,కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

గొప్ప కమ్యూనిస్టు లక్ష్మీదేవమ్మ

• జిల్లాలో మహిళా ఉద్యమానికి ఊపిరి
• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
• ఆమె ఆశయాలను కమ్యూనిస్టులుగా నెరవేర్చాలి
• మాజీ ఎంపీ,సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు పి మధు







నవతెలంగాణ- వనపర్తి

నమ్మిన సిద్ధాంతం,జీవిత ఆశయాల సాధన కోసం నిరంతరం, నిక్కచ్చిగా కష్టపడి పనిచేసిన గొప్ప కమ్యూనిస్టు లక్ష్మీ దేవమ్మ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం రాజనగరం రోడ్డులోని కళ్యాణ సాయిగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాయకురాలు ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ సంస్మరణ సభ సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం,డి జబ్బార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముందుగా లక్ష్మీదేవమ్మ చిత్రపటానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,కేంద్ర కమిటీ సభ్యులు పి మధు,అరుణ్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, లక్ష్మీ దేవమ్మ కుటుంబ సభ్యులు సీపీఐ(ఎం) నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఎప్పుడూ కష్టాల్లో నుంచి పుట్టుకొస్తారని, కానీ కడదాకా నిలిచిన వ్యక్తి మంచి గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అవుతాడని అన్నారు. శ్రీహరి లక్ష్మీదేవమ్మలు వారి చిన్నతనం నుంచి కమ్యూనిస్టు సిద్ధాంతాలను నమ్మి చివరి వరకు ఉద్యమాలకు ఊపిరి పోస్తూ ప్రజల పక్షాన నిలవడం గొప్ప విషయమన్నారు. ప్రజల ఎప్పుడు కష్టాల్లో ఉన్నా వారి స్వలాభాన్ని పక్కన పెట్టి ప్రజాసేవ చేయడం కమ్యూనిజమన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం, ఉన్నత సమాజ నిర్మాణానికి కంకణబద్ధులై సిద్ధాంతానికి కట్టుబడి, ప్రలోభాలకు లొంగకుండా, ఉద్యమాల్లో ఎదురయ్యే ఆటుపోట్లకు ఎదురీదుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. అలాంటి వారిలో లక్ష్మీ దేవమ్మ దంపతులు కూడా ఉండటం గర్వకారణమన్నారు. ఈ సమాజంలో కమ్యూనిస్టులకు భవిష్యత్తు ఉందా అని ప్రశ్నించే వారికి సమాజంలో కార్మిక కర్షక లోకం ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారని, ఎర్రజెండాలు ఎగురు తూనే ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. కమ్యూనిస్టుల లక్షణం ఉన్నతమైన సమాజ నిర్మాణమని, భవిష్యత్తు అంతా కమ్యూనిస్టులదే కాబోతోందని హితవు పలికారు. కమ్యూనిస్టుల ఎజెండా లేకుండా దేశానికి భవిష్యత్తు ఉందా అన్నది బూర్జువా పార్టీల నాయకులు ఆలోచి ంచాలని సూచించారు. దేశంలో రాష్ట్రంలో ఏ పార్టీ అధి కారంలో ఉన్నా కమ్యూనిస్టుల ఎజెండాగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కోసం ప్రాణాలు అర్పించే శక్తి కమ్యూనిస్టులకు ఉందని తెలిపారు. ఇటీవల శ్రీలంకలో జరిగిన శ్రీలంకలో జరిగిన ఎన్నికలే అందుకు నిదర్శనమన్నారు. భవిష్యత్తులోనూ భారత్‌లో ఆ పరిస్థితులు రాబోతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ ప్రజలను ఇబ్బందుల పాలుచేస్తే ప్రభుత్వాన్ని నిలదీసీ, పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేర్చాల్సిందేనని డిమాండ్ చేశారు.







ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమాలు చేపట్టాలి

• సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు పి మధు, అరుణ్ కుమార్



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో లక్ష్మీ దేవమ్మ దంపతులు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని చెప్పారు.పార్టీ కార్యకలాపాలకు, ఉద్యమ బలోపేతానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి నాయకత్వం కార్యకర్తలు పార్టీ పెరగడానికి వారు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఇలాంటి ఆదర్శ దంపతుల స్మరించుకోవడం కమ్యూనిస్టుల బాధ్యత అన్నారు. వీరి ఆశయాలను ఆదర్శాలను మంచి కమ్యూనిస్టు నాయకులుగా ఎదగాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కా రానికి నిరంతరం ఉద్యమాలు చేపట్టాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆశయాలను సాధించడంతో పాటు పార్టీ విస్తరణచాలా ముఖ్యమన్నారు. అప్పట్లో అంబలి కేంద్రాల ఏర్పాటు, ఎందరో అభాగ్యులను ఆదుకోవడానికి ఉపయోగపడిందని తెలిపారు. స్థానికంగా ఉన్న నాయకులే ఉద్యమాన్ని నడపాలంటే వ్యయప్రయాసాలకు ఓర్చుకోవాల్సి ఉంటుందన్నారు.అలాంటిది హైదరాబాదులో ఉంటూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మహిళా ఉద్యమాన్ని ఉధృతంగా నడపడం, సంఘాన్ని బలోపేతం చేయడం ఒక లక్ష్మీదేవమ్మకే సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసిన ఆమె చివరకు తన దేహాన్ని కూడా విద్యార్థుల ప్రయోగానికి ఉపయోగపడుతుందని భావించి వారి కుటుంబాన్ని ఒప్పించడం చాలా గొప్ప విషయమన్నారు.ఇంతటి గొప్ప నాయకురాలు నా సేవలను నేటి నాయకుల అనుసరణీయమని భావిస్తున్నానని తెలిపారు. ఈ మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీగా సీపీఐ(ఎం) కు పెద్దపెద్ద, అనుభవమైన సీనియర్ నాయకుల మృతి పార్టీకి తీరని లోటుగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శులు ఏ రాములు,పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు,బాల్‌రెడ్డి,కిల్లె గోపాల్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ఐద్వా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధురం...సీతాఫలం

• పోషకాలు పుష్కలం, సామాన్యులకు అందుబాటు ధరలు
• తీయదనానికి మారుపేరు ఈ ఫలం
• మార్కెట్లో పేదోడి ఆపిల్ కు భలే డిమాండ్
• ఇతర ప్రాంతాలకు ఎగుమతవుతున్న కరువు జిల్లా
• పేదోడి ఇంటికి దసరా పండుగ తెచ్చే సీతాఫలం పై ప్రత్యేక కథనం

సీతాఫలం...ఆ పేరు వినగానే నోరూరుతుంది. అందుకే దీని మధుర ఫలం అని పిలుస్తారు. 60 రోజుల పాటు లభించే ఈ ఫలాలకు భలే డిమాండ్ ఎక్కువే. ఈ పండులో పోషకాలు పుష్కలం... సహజ సిద్ధంగా ఎలాంటి రసాయనాలు వాడకుండా అటవీ ప్రాంతాల్లో లభించే పండ్లను ప్రజలు ఇష్టంగా తింటారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం పాత బస్టాండ్ దగ్గర ఉండే మార్కెట్లో ఒక్క గంప 600 నుండి 1000 పలుకుతుంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు పొలం గట్లపై అటవీ ప్రాంతాల్లో సీతాఫలాలను తెంపుకొని తెచ్చి మార్కెట్లో ధరలు అమ్ముకొని దసరా పండుగకు సంబంధించిన బట్టలు సామాన్లు కొనుగోలు చేస్తారు.





నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరు కరువు జిల్లాగా పేరు ఏడాదిలో కేవలం 60 రోజులు అందరి నోరు ఊరించే సీతాఫలాలు పుష్కలంగా లభించే ప్రాంతం ఇది. దసరా పండుగకు పేదోడి ఇంటికి పండుగ తెచ్చే సీజన్ కూడా ఇదే. ఒకవైపు పండగలు సంబరాలు చేసుకునే సమయం ఇది. కుటుంబమంతా కలిసి సంతోషంగా దసరా పండుగ చేసుకోలేని స్థితిలో ఈ సీతాఫలం సీజన్ అందరికీ కళ్ళల్లో ఆనందాన్ని నింపుతుంది. కోడి కూత తో నిద్రలేచి గ్రామీణ ప్రాంత పేదలు పొలం గట్ల వెంట గుట్టల వెంట అటవీ ప్రాంతాల వెంట విషర్పాలను జంతువులను సైతం లెక్కచేయకుండా చెట్టు చెట్టు తిరిగి పాకానికి వచ్చిన శీతాకాలం తెంపి మార్కెట్లోకి తెచ్చి వచ్చిన ధరలకు అమ్ముకొని పండుగ ఖర్చులు ఖర్చులు తీర్చుకుంటారు. ముఖ్యంగా ఈ సీతాఫలాలు మహబూబ్నగర్ జిల్లా కేంద్రాన్ని చుట్టూ ఉన్న నవంపేట అన్వాడ మహబూబ్ నగర్ రూరల్ ప్రాంత అటవీ ప్రాంతాలు పొలం గట్లపై సీతాఫలాలు లభించే ప్రాంతాలుగా గుర్తింపు ఉన్నది. 10 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోజు ఆదేశాలతో సీతాఫలాల గుజ్జును వెలికి తీసి నిలువచేసే కేంద్రాలను నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రం మహబూబ్నగర్ జిల్లా నవపేట్ మండల కేంద్రంలో నెలకొల్పారు. తరవాత కేంద్రాల అందరికీ అందుబాటులోకి రాలేదు. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలందరూ ఈ సీతాఫలం దించి జిల్లా కేంద్రంలో అమ్ముకుంటున్నారు. జిల్లా పోలీస్ పర్యట గ్రౌండ్ ముందు ఉన్న ఈ రోడ్డుపై ప్రతిరోజు హైదరాబాద్, ప్రాంతాలకు దాదాపుగా 10 టన్నుల సీతాఫలాలు ఎగుమతి అవుతున్నట్లు అకటి వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలో విరివిరిగా లభించే సీతాఫలాల నిలువ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఇది ఒక వ్యాపారంగా గుర్తించి ప్రోత్సహించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

సీతాఫలంలో..పోషకాలు ఎన్నో..

మధురమైన సీతాఫలములో బోలెడు పోషకాలు ఉన్నాయి. మనిషికి కావలసిన సమతుల్యమైన ఆహారం ఈ ఫలంలో లభిస్తుంది. సీతాఫలం లోని పీచు, ఖనిజాల లవణాలు, విటమిన్లు శరీరానికి ఇచ్చే పోషణాలను పుష్కలంగా ఉంటాయి. మనిషి కండరాలు దృఢంగా ఉండేందుకు బలాన్ని ఇస్తాయి. ఈ సీతాఫలాలు తినడం ద్వారా మనిషి కడుపులోని మంటను తగ్గించి జీర్ణశక్తిని పెంచుతుందని డాక్టర్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.చిన్న పిల్లలకు చిన్న పిల్లలకు బాలింతలకు ఈ సీతాఫలాలు ఎంతో శక్తినిస్తాయంటారు. సీతాఫలాలు ఎక్కువ తిన్నవారిలో కంటి జబ్బులు , గుండె జబ్బులు రావడం తక్కువ అంటున్నారు. మెదడు, నాడీ వ్యవస్థ గర్భస్రావం వంటి వ్యాధులు రావంటున్నారు. మనుషులలో రక్తహీనత తగ్గుతుందని, మూత్రాశయ రోగులు బరువు పెరగడం మూత్రశయ రోగులు బరువు పెరగడం, ఎముకల పరిపుష్టికి దోహదపడుతుంది. ఈ సీతాఫలాలలో చక్కెర శాతం ఎక్కువ ఉంటుంది కాబట్టి షుగర్ వ్యాధిగ్రస్తులు తినకపోవడం మంచిదని డాక్టర్లు సూచిస్తున్నారు.



అంతరించిపోతున్న చెట్లు

25 సంవత్సరాల క్రితం ఎక్కడ చూసినా సీతాఫలాల చెట్లు విరివిరిగా కనిపించేవి. రోజు రోజుకి జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు చెట్ల సంరక్షణ లేకపో వడంతో సీతాఫలాల చెట్లు అంతరించిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం లో భాగంగా సీతాఫలాల మొక్కలను పెంచి నాటుతున్న వాటి సంరక్షణ సరిగ్గా లేక అటవీ ప్రాంతాల్లో సీతాఫల చెట్లు అంతరించిపోతున్నాయి. ఒకప్పుడు సీజన్లో అటవీ శాఖ వారు వేసే టెండర్లు ఎక్కువమంది పోటీపడి సీతాఫలాల టెండర్లను దక్కించుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు.. గ్రామీణ ప్రాంత కూలీలు పేదోలు ఉపాధి పై పెద్ద దెబ్బ పడుతున్నది. సీతాఫలాల చెట్లను పొలం గట్లపై నాటుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులను ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు.

ఎస్సీ కులగణన తరువాతనే వర్గీకరణ చేయాలి

• రాష్ట్ర ఎస్సీ 57 ఉపకులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయరాములు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కుల గణన తర్వాతనే వర్గీకరణ చేయాలని రాష్ట్ర ఎస్సీ 57 ఉపకులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉమ్మడి జిల్లా తెలంగాణ మాదాసి కురువ/మాదారి కురువ, సంఘం ఆధ్వర్యంలో టిఎన్ జీవో భవనములో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులగడన చేసిన తర్వాత వర్గీకరణ చేయాలని, ఎస్సీ వర్గీకరణలో ఉప కులాల తో పాటు మాదాసి కురువ/ మాదారి కురువ 57 ఉప కులాలలో కులగణన వర్గంలో చేర్చాలన్నారు.57 ఉప కులాల ధ్రువీకరణ పత్రాలు ఆర్డిఓ ద్వారా కాకుండా, ఎమ్మార్వో ద్వారా ఇవ్వాలి, 57 కులాలలో ఫలాలు ప్రభుత్వ ఫలాలు పండలేదని, కులాలను కుల గణన చేసి ప్రభుత్వం వారిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు. డిజిటల్ సర్వే రేషన్ కార్డులో, పట్టా పాస్ బుక్, లో ప్రతి మండల కేంద్రంలో గ్రామాలలో మన కుటుంబ సభ్యులు కురవగా పిలవబడే మాదాసి కురువ (ఎస్సీ) సీరియల్ నెంబర్ 30 సర్వే కొచ్చిన వారి ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ అధికారులు వచ్చిన స్పష్టముగా కులం పేరు చెప్పి డిజిటల్ సర్వేలో ఎంట్రీ చేసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాసులు, కడుమూరు బాలరాజ్, ఆంజనేయులు, పోతుల మల్లయ్య, నర్వ మండలం రాష్ట్ర నాయకులు, వెంకటయ్య, నారాయణపేట ఎస్సీ ఉప కులాల అధ్యక్షులు పోర్ల లింగప్ప, మోహన్, ధర్మయ్య, మాదాసి కురువ రాచాల భీమరాజు, మాదాసి కురువ బండారి మల్లేష్, ఆశప్ప, కన్మనూరు శ్రీనివాసులు, ఉమ్మడి మహబూబ్‌నగర్, షాద్‌నగర్ ,గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, ఆత్మకూర్, వివిధ జిల్లా, మండలాల, గ్రామాల, నుంచి మాదాసి/మాదారి పాల్గొన్నారు.



మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ అమరచింత పట్టణాల్లో దేవీ నవ రాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం నాలుగో రోజు అమ్మవారా మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో నెలకొల్పిన దుర్గమాత విగ్రహాన్ని రూ.2.79కోట్ల నగదుతో అలంకరించి పూజలు నిర్వహించారు. అమరచింత పట్టణంలోని జగన్‌వాడలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహాన్ని రూ.81.21లక్షల నగదుతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.




అమరచింతలో.

రాష్ట్రస్థాయి పోటీలకు మాస్టర్ మైండ్ విద్యార్థిని

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థిని గోపీమీనాక్షి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ఈ.రంగారెడ్డి ఆదివారం తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రం లోని బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో ఈ నెల 2న నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో గోపీమీనాక్షి అండర్ 16 విభాగంలో 60 మీటర్ల పరుగు పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఈనెల 7, 8వ తేదీల్లో హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో గోపీమీనాక్షి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం, సిబ్బంది అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ దామోదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రామన్న గట్టు రిజర్వాయర్ పనులు పూర్తిచేయాలి

• కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-పాన్‌గల్

పాన్‌గల్ మండల పరిధిలోని గుబులాపూర్ శివారులో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన రామన్న గట్టు రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రసభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన రామన్న గట్టు రిజర్వాయర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామన్న గట్టు రిజర్వాయర్ పనులు జీవో లేదని, ఎలాంటి పనులు మంజూరు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటన్నారు. అధికార పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వం మంజూరు చేసిన రామన్న గట్టు రిజర్వాయర్ పనులకు సంబంధించిన జీవో కాపీని విలేకరుల సమక్షంలో విడుదల చేశారు. రైతులు మీద ప్రేమ ఉంటే గత ప్రభుత్వం మంజూరు చేసిన రామన్న గట్టు రిజర్వాయర్ పనులను వెంటనే చేపట్టి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ రిజర్వాయర్ పనులు పూర్తి చేయకపోతే రైతులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రునాయక్, నరసింహ, బాలస్వామి, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు

నవతెలంగాణ-వనపర్తి

పారితోషితం లేని అదనపు పనులను తాము చేయబోమంటూ సోమవారం ఆశా కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుచ్చమ్మ, సునీత, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వనపర్తి జిల్లాలో ఆశా వర్కర్లు ప్రజల వద్దకు వెళ్లినప్పుడు బీపీ, షుగర్ టెస్టులు చేయాలని కలెక్టర్ ఆదేశించడం ఆక్షేపనీయమని వారు పేర్కొన్నారు. ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలంతా పాల్గొని విజయవంతం చేయాలాని పిలుపునిచ్చారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

• 12 మంది అరెస్ట్, 10 బైకులు, నగదు స్వాధీనం


పోలీసులు అరెస్టు చేసిన కోడి పందెంరాయుళ్లు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి సమీపంలో నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరంపై శనివారం సాయంత్రం దాడి చేసి 12 మందిని అరెస్ట్ చేసి పది బైకులు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం ఆరేపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో కృష్ణానది వద్ద కొందరు కోడిపందేలు ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 12 మందిని అదుపులోకి తీసుకొని 10 బైకులు, 9 సెల్‌ఫోన్లు, రూ.11,590 నదుతో పోటు 8 కోడి పుంజులను స్వాధీనం చేసుకొని పై వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో పోలీసు సిబ్బంది యుగంధర్, వెంకటన్నగౌడ్, బాలరాజు, ఏఎస్సై బీచుపల్లి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ -పెబ్బేరు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా శ్రీరంగాపురం మండలం నాగసాని పల్లె గ్రామానికి చెందిన బీరం రాజశేఖర్ రెడ్డి నియమితులైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ అల్వాల్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం కమిటీ పనిచేస్తోందన్నారు. కార్యదర్శిగా ఎన్నికైన రాజశేఖర్‌రెడ్డి అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.


బీరం రాజశేఖర్ రెడ్డి

కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రియదర్శని జూరాల పవర్ ప్రాజెక్టు, లోయర్ జూరాల ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ సూరిబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూరాల ప్రాజెక్టులో 5 యూనిట్లలో 237. 636 మిలియన్ యూనిట్ల విద్యుత్, లోయర్ జూరాల ప్రాజెక్టు 6 యూనిట్లలో 213.739 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

రివ్యూ పిటిషన్ కొట్టివేతపై ఆగ్రహం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఎస్సీ, ఎస్టీ సబ్ కోటా తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేయడంపై జిల్లా మహాల మహానాడు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మదనాపురం మండల కేంద్రంలో జిల్లా కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి సహదేవుడు, జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ కోట తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్ లను తిరస్కరించడం సుప్రీం కోర్టు మనువాదానికి నిదర్శనమన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసి సిటీ చట్టాన్ని బలహీనపరిచేలా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమించిన దళితులు మోడీ ప్రభుత్వ మెడలు వంచితే పార్లమెంటు సుప్రీం తీర్పు సరి చేసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ సుప్రీం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.నాగరాజు, దాసరి మురళి, దాసరి శ్రావణ్ , దుప్పల్లి కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శమూర్తికి ఘన నివాళి

• అధ్యయనం, పోరాటమే ఆమె నినాదం • మంచి కమ్యూనిస్టు నేత లక్ష్మీదేవమ్మ
• సమసమాజ నిర్మాణమే ఆమెకు నివాళి • సంస్మరణ సభలో వక్తలు

తాను.. తన కుటుంబం నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు కట్టుబడి సైద్ధాంతిక అవగాహనతో మహిళలు, రైతుల, సామాన్య ప్రజల కష్టనష్టాలు తెలిసిన ఆదర్శ మూర్తి లక్ష్మీదేవమ్మ అని వామపక్ష నేతలు కొనియాడారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ అధ్యక్షతన ఆదివారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదటి అధ్యక్షురాలు కామ్రేడ్ ఎన్ఎస్.లక్ష్మీదేవమ్మ సంస్మరణ సభ నిర్వ హించారు. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ పెనుమల్లి మధు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వక్తలు లక్ష్మీదేవమ్మతో తమకున్న అనుబంధం, సీపీఎం, మహిళా సంఘం నాయకురాలిగా ఆమె చేపట్టి న ఉద్యమాలు, సమాజంపై అవగాహన, పార్టీ పరిస్థితులు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంపై వివరించారు.

నవతెలంగాణ-వనపర్తి


కామ్రేడ్ లక్ష్మీదేవమ్మకు నివాళులర్పిస్తున్న వామపక్ష నేతలు

చల్లించిపోయేది..

- సీపీఎం రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, భూపాల్





లక్ష్మీదేవమ్మ చిన్న తనం నుంచే బడుగు బలహీన వర్గాల జీవితాలు కుటుంబాల పరిస్థితులు విద్యార్థుల దీన పరిస్థితిపై లక్ష్మీదేవమ్మ చల్లించిపోయేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, భూపాల్ అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ మనకేం చేసిందని ఆలోచిస్తారని, అలా కాకుండా నిజమైన కమ్యూనిస్టులు పార్టీ కోసం మనం ఏం చేశామనేది చేసి చూపించాలని, అలాంటి వ్యక్తి కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ అని కొనియాడారు. గొప్ప ఆదర్శ భావాలు లక్షణాలు కలిగిన నాయకురాలని కీర్తించారు. కరువు కాలంలో పేద కుటుం బాలను ఆదుకోవడానికి అంబలి కేంద్రాలను నడపడానికి ఆమె చేసిన కృషి ఎనలేనిది అన్నారు. విద్యార్థులకు చదువు ప్రాధాన్యతను వివరిస్తూ పుస్తకాలు కొనుక్కొని చదువు కునేలా ప్రోత్సహించేది అన్నారు. తన కుటుంబ నేపథ్యాన్ని ఆకలింపు చేసుకున్న లక్ష్మీదేవమ్మ భర్త శ్రీహరికి తోడు నీడ గా ఉంటూ ఉద్యమాల్లో పాలుపంచుకున్నది అన్నారు. మహిళా సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేసే సమయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా సంఘాన్ని పెపట్టడంతోపాటు బలోపేతం చేయడానికి ఆమె చేసిన అంతర్గతంగా చాలా కృషి చేసేదన్నారు. ఆ మె నడవడిక, ప్రజలతో మమేకమై పలకరించడం, ఉద్య మ నేపథ్యాన్ని వివరించడం ఆమెకు ఆమే సాటి అన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా అక్కడి స్థానికులంతా తన సొంత మనిషిలా ఆమెను స్వీకరించే వారిని, అమ్మ మళ్లీ ఎప్పు డు వస్తావు అని పిలిచేవారని గుర్తు చేశారు. స్థానిక పరిస్థి తులను అర్థం చేసుకోవడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి, ఉద్యమ నిర్మాణానికి ఆమె సేవలు మరువలేనివన్నారు. తనకు పరిచయం ఉన్న ప్రతి గడపకు వెళ్లి అందరినీ పలకరించే విధానం ఆమెకు ఇష్టం అన్నారు. తన కుటుంబ బాగోగులు చూస్తూనే పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాల పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ సూచనలు చేసే వారన్నారు.

జనం సమస్యల చుట్టూ..


- రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ



వనపర్తి వాసిగా కామ్రేడ్ లక్ష్మీదేవితో తనకు బాగా పరిచయం ఉందని, అప్పట్లో జనం సమస్యల చుట్టూనే కమ్యూనిస్టులు ఉండే వారని, ఇప్పటికీ ఆనవాయితీని కొన సాగించడం.. ఏది ఆశించకుండా ప్రజలకు సేవచేయడం తనకు ఎంతగానో ప్రేరణ కలిగిస్తుందని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. కార్మికులు కర్షకులు ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని తెలిపారు. కామ్రేడ్ శ్రీహరి, లక్ష్మీ దేవమ్మలు కమ్యూనిస్టులుగా ఆనాటి స్థానిక నాయకులు వనగంటి ఈశ్వర్ ఆధ్వర్యంలో చాలాకాలం కలిసి ప్రజలకు సేవ చేశామని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా రెండు సార్లు పనిచేసినప్పుడల్లా కమ్యూనిస్టులతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని చెప్పారు. మహిళలను సంఘటితం చేయడంలో ఆమెకు సాటి లేరన్నారు. నిత్యం జనం చుట్టూ ఉంటూనే సమస్యల కోసమే పోరాడేవారన్నారు. వనపర్తి కేంద్రంగా ఎంతో మంది మంచి నాయకులుగా ఎదిగి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. కమ్యూనిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు.

కమ్యూనిస్టు ఆశయాలకు అంకితం..

- కందాల రామకృష్ణ, సీపీఐ సీనియర్ నాయకుడు



కామ్రేడ్స్ శ్రీహరి, లక్ష్మీ దేవమ్మలు కమ్యూనిస్టు ఆశయాలకు అంకితం అయ్యారని సీపీఐ సీనియర్ నాయకులు అందాల రామకృష్ణ అన్నారు. కామ్రేడ్ శ్రీహరి సీపీఐలో ఉండి కల్లుగీత కార్మిక సంఘంలో పనిచేస్తున్న సందర్భంగా కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ కుటుంబంతో పరిచయం ఏర్పడిందని తెలిపారు. వారి ఇంటికి వెళ్లిన ప్రతిసారి కమ్యూనిస్టు ఉద్యమం గురించి, మార్పుల గురించి చర్చించే వారిని తెలిపారు. కమ్యూనిస్టులు విడిపోయినప్పటికీ ఐక్యమై పని చేస్తేనే సమాజంలోని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కాంక్షించే వారన్నారు. సమైక్య ఉద్యమాలను దెబ్బతీయాలని ఆనాటి నుంచి నేటి వరకు రాజకీయ పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టి ఎర్రజెండాలు ఏకమైతేనే ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని, లక్ష్మీదేవమ్మ లాంటి వారి ఆశయాలు నెరవేరుతాయన్నారు.

అధ్యయనం, క్రమశిక్షణ మాకిచ్చిన బహుమతులు

-మమత, ఢిల్లీ రాష్ట్ర సీపీఎం నాయకురాలు



చిన్ననాటి నుంచి పెరిగి పెద్దయ్యే వరకు తమకు అధ్యాయనం, క్రమశిక్షణను అందించిన మహామూర్తి మా అమ్మమ్మ అని ఢిల్లీ రాష్ట్ర సీపీఎం నాయకురాలు, లక్ష్మీదేవమ్మ మనవరాలు మమత అన్నారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమ్మిధనొక్కటి ఆహుతిచ్చాను అనే బలమైన సూక్తిని తమకు బోధించేవారన్నారు. మా చిన్నతనంలోనే ఆమె ఉద్యమాలకు వెళ్లినప్పుడు. లేదా తాతయ్య ఉద్యమాలకు వెళ్లినప్పుడు ఇంటి పరిస్థితుల గురించి ఆలోచించ కుండా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు అవసరమైన పనిలో నిమగ్నం అవ్వాలని భరోసానిచ్చేదన్నారు. నిరంతరం అధ్యయనం చేయడం ఆమెకు అలవాటు అన్నారు. మధ్యాహ్నం లేకపోతే సమాజాన్ని అర్థం చేసుకోలేమని వివరించే వారు అని తెలిపారు. పొదుపు చేయడం తమకు నేర్పారని, ఆ పొదుపు డబ్బులతోనే ఇంటి అవసరాలకు తప్పించి ఉన్న డబ్బు అంతా పార్టీ కార్యక్రమాలకు పార్టీ ఫండ్కు అందజేసే వారిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తను ఎంచుకున్న రాజకీయ లక్ష్యం కోసం నిరంతరం కష్టపడేవారు అని తెలిపారు. సమాజం మార్పు కోసం చేసే ప్రయత్నంలో సఫలీకృతం కావాల్సిన అవసరం ఉందని అప్పుడు ఆమెకు ఘనమైన నివాళి అర్పించినట్లు అవుతుందని తెలిపారు.

"మా అమ్మమ్మ కథ" ఎందరినో ఆకర్షించింది

-అర్జున్, లక్ష్మీదేవమ్మ కుమారుడు



తన తల్లి లక్ష్మీదేవమ్మ రచించిన "మా అమ్మమ్మ కథ" ఎందరినో ఆకర్షించిందని, వారి హృదయాలను గెలు చుకుందనిలక్ష్మీ దేవమ్మ చిన్నకుమారుడు హైకోర్టు న్యాయ వాది అర్జున్ అన్నారు. తన తల్లిపై మేనమామ కాగితాల బలరాం వంటి వారందరి కృషి ఆమె జీవితాన్ని మలుపు తిప్పిందని గుర్తు చేశారు. నిరంతరం పుస్తకాలు కొనడం, చదవడం, రాయడం ఆమె పనిగా పెట్టుకునేదని తెలిపారు. ఆమె చేసే ఎన్నో రకాల సహాయ సహకారాల కారణంగా ఆమెకు అజ్ఞాత సోదరిగా 'మోటూరు ఉదయం' పేరు పెట్టారని ఆ గుర్తింపు ఆమెకు ఉందని గుర్తు చేశారు. వనపర్తి ప్రాంతం అంటే అమ్మకు ఎం తో ఇష్టమని, ఇక్కడికి వచ్చిన ప్రతిసారి బంధువుల ఇళ్లకు వెళ్లి పార్టీ గురించి అందరికీ చెప్పేదని వారు ఈ మధ్యలో తనకు గుర్తు చేశారని తెలిపారు. ఓ సమయంలో కల్వకుర్తికి వచ్చినప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎద్దుల బండి పై తిరిగారని, హెరాల్ట్ బైమర్లు అంటే చాలా ఇష్టమని తన కు ఇతరులు చెప్తుంటే ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఆమె పోరాటానికి నిదర్శనమే ఆమెకు వచ్చిన గుర్తింపుని సంతో షం వ్యక్తం చేశారు. ఆమె స్ఫూర్తితో భవిష్యత్తులో తాము కూ డా పార్టీకి, ప్రజా పోరాటాలకు అందుబాటులో ఉండి సహ కరిస్తామని తెలిపారు.

పుస్తకాలు కొనిచ్చి చదివించేవారు

-ఏరాములు, సీపీఎం మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి



తాము విద్యార్థి దశలో ఉండగా సభలు సమావేశాలు జరిగినప్పుడు అక్కడకు వచ్చిన కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ మీకు ఇష్టమైన పుస్త కాలు తీసుకోండి నేను డబ్బులు కడతాను అని పుస్తకాలను కొనిచ్చి చ దివించే వార ని సీపీఎం మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఏ.రాములు అన్నారు. విద్యార్థులుగా ఉన్నప్పుడే మార్క్సిజాన్ని, ఎర్ర జెండా ఉద్యమాన్ని అధ్యయనం చేయాలని సూచించేవారున్నారు.

ఆటుపోట్లకు ఎదురెళ్లిన వీరవనిత

-వర్ధం పర్వతాలు, నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కరువు కాటకాల సందర్భంగానూ, ఉద్యమాల అణచివేత సందర్భాలలోనూ ఆటుపోట్లకు ఎదురెళ్లి నిలబడిన వీరవనిత కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ అని సీపీఎం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. కొల్లాపూర్, అచ్చంపేట, వనపర్తి ప్రాంతాలలో నిర్వహించిన భూపోరాటాలలోనూ ఆమె పాల్గొన్నారు అని గుర్తు చేశారు. ఆమె నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నామని తెలిపారు.

ఉద్యమాల రూపంలో మనలోనే ఉన్నారు..

-భాస్కర్ రెడ్డి, సీపీఎం సీనియర్ నాయకులు



కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఉద్యమాల రూపంలో ఆమె మన మధ్యలోనే ఉన్నారని సీపీఎం సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి అన్నారు. తమ గ్రామానికి వచ్చినప్పుడు ప్రతి కుటుంబం ఇంటికెళ్లి పోరాటాల గురించి చెప్పి పార్టీని బలపరిచారని తెలిపారు. మహిళలను పోగు చేసి సంఘాన్ని పెట్టి ఉద్యమాలను నిర్మించారన్నారు. కష్టాల్లో ఉండే పార్టీ వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారని తెలిపారు. మంచి ఆశయాలను ఆదర్శాలను కలిగిన లక్ష్మీదేవమ్మ ఆదర్శ కుటుంబాన్ని పార్టీకి అందించిందని కొనియాడారు.

నిరంతర పోరాటంలో నా సంఘం

- గీత, ఐద్వా నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి



ఐద్వా సంఘాన్ని నిర్మించిన నాటి నుంచి నేటి వరకు నాసంఘం ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగాలని లక్ష్మీ దేవమ్మ ఆకాంక్షించే వారిని ఐద్వా నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి గీత అన్నారు. ఐద్వా సంఘం ఏర్పాటు తొలినాళ్లలో ఆమెతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని, మాకందరికీ ఆమె మార్గదర్శిఅని కొనియాడారు.

సమాజానికి ఆమె ఆదర్శం

-పద్మ, ఐద్వా మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి

మహిళ సంఘా నికి, మహిళా సమాజా నికి ఆమె ఆదర్శ ప్రా యమని అయితే మహబూబనగర్ జిల్లా కార్యదర్శి పద్మ అన్నా రు. సమాజానికి ఎం తో కొంత చేయాలన్న తపనతో విద్యార్థి దశ లో సమాజం గురించి ఆలోచించారని తెలిపారు. ప్రతి కుటుంబం శుభ్రత పరిపుష్టి ఆహారాన్ని తీసుకోవాలని ఆకాశించారన్నారు.

బతికినా.. శవమైనా.. సమాజ సేవ కోసమే..

-ఏ.లక్ష్మి, ఐద్వా వనపర్తి జిల్లా కార్యదర్శి



బతికున్నంత కాలం.. చివరకు చనిపోయి శవమైనా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ ఆశయమని, ఆమె నిర్ణయం తమకు ఎంతో స్ఫూర్తిని కలిగించిందని ఐద్వా వనపర్తి జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి అన్నారు. చిన్ననాటి నుంచి చివరి దశ వరకు ప్రజలకు ఎన్నో సేవలు చేసిందని, శవమై కూడా మెడికల్ విద్యార్థులకు ఉపయోగపడు తుందని ఆమె కీర్తి ఎన్నటికీ మరువలేనిదని గుర్తు చేశారు. ఆమె అనుభవాలను తీసుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొందిస్తామని తెలిపారు.

ఆమె బాటలో పయనిస్తాం...

- నర్మద, ఐద్వా జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి



కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ బాటలో పయనిస్తూ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలలో ముందుకు సాగుతామని ఐద్వా జోగు లాంబ గద్వాల జిల్లా కార్య దర్శి నర్మదా అన్నారు. ఆమె జీవితం ఆదర్శ ప్రాయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నాయకులు, ఐద్వా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మీదేవమ్మకు జోహార్లు అర్పిస్తున్న సీపీఎం ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


సంతాప సభకు హాజరైన జనం



రుణమాఫీ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

రైతుల రుణమాఫీ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుచేసి తీరుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీ విడిగేషయంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే దాదాపు 20వేల కోట్లకు పైగా రుణమాఫీ జరిగిందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు ఎన్ని ఇబ్బందులు ఎదురైన రుణమాఫీ చేసి తీరుతామన్నారు. రేపు కల్వకుర్తి నియోజకవర్గంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు అవుతున్నారని ఆయన తెలిపారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని కడ్తాల్, వెల్దండ, కల్వకుర్తి మండలాల లోని వివిధ గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో స్పష్టంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు లక్ష్మీదేవమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కళావతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రతి మహిళ లక్ష్మీదేవమ్మను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కళావతి అన్నారు. ఎన్ఎస్.లక్ష్మీదేవమ్మ మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటన్నారు. ఆమెను సాస్మరణ చేయడం ప్రతి కమ్యూనిస్టు బాధ్యతగా గుర్తించాలని ప్రతి మహిళలు ఆమె బాటలో నడవాలన్నారు. కార్మికుల, కర్షకుల, రైతాంగ సమస్యలు తీరేంతవరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేస్తుందని సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. పదవులతో ప్రమేయం లేకుండా ప్రజా సేవయే ఏజెండాగా పనిచేసిన మహిళా మూర్తి లక్ష్మీదేవమ్మా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు రాణి, ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ రేణుక, సరిత, సైదమ్మ రేవతి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫైబర్ నేరాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకూడదని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా కొత్త నెంబర్ నుంచి ఫోన్ చేసి ఓటిపి చెప్పమని అడుగుతారు. అలాంటప్పుడు ఓటీపీ చెప్పకుండా వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా అపరిచిత వ్యక్తులకు సెల్ ఫోన్లు ఇవ్వడం గానీ, చార్జర్లు ఇవ్వడం గానీ చేయకూడదన్నారు. ఎవరైనా ఫోన్ చేసి మీకు లాటరీ తగిలింది. అందుకొరకు ఒక నెంబర్ చెప్తాము ప్రెస్ చేయండని అన్నప్పుడు అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉంటూ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిని వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సాయిని శ్రీనివాసరావు, కొల్లాపూర్ సీఐ మహేష్, స్థానిక స్టేషన్ ఎస్ఐ గోకరి తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గువ్వ సాలమ్మ(60) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. అలాగే రేవల్లి గ్రామానికి దుల్ల ఎల్లయ్య(50) వారంరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ తక్షణ సహాయం కింద రూ.5వేలు చొప్పున బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో జడ్చర్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివానంద్ యాదవ్, హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, శివ, ఆంజనేయులు, చింటూ, జగన్, పరుషరాములు, నాగయ్య, రేవల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గెల్వలయ్య, జగత్ రేడ్డి, జెపాల్ రేడ్డి, వెంకటయ్య, బాలరాజ్, జగదీష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కోడేరు



మండలంలోని ఎత్తంగ్రామ పరిధిలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఆటో నెంబర్ టీఎస్ 31 టీఏ 3158ను పట్టుకొని అందులో తీసుకెళ్తున్న 5.5 క్వింటాల్‌ల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసి ఆట్టి ఆటో డ్రైవర్ మానపాడు రమేష్, తండ్రి వెంకటయ్య అయిన కోడేరు గ్రామం వ్యక్తిపై కోడేరు ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వెలుగొండ గ్రామం నుండి వెలిగొండ గేటు దగ్గర ఆగిఉన్న టాటా ఏసీ ఆటోను నెంబర్ ఏపీ 24 టీవీ 0480 గల వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దాదాపుగా 7క్వింటాల బియ్యం ఉన్నట్లు గుర్తించి బియ్యంను అక్రమంగా తరలిస్తున్న భాస్కర్, రషీద్‌పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.

మైసమ్మ దేవతను దర్శించుకున్న భక్తులు

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మను ఆదివారం భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు హైదరాబాద్, జోగులాంబ గద్వాల, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, జిల్లాల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని ఆత్మకూర్, కర్నూలు జిల్లా నుంచి భక్తులు వచ్చి మైసమ్మను దర్శించుకుంటారు. హుండీ ఆదాయం రూ.61,026, టికెట్ అమ్మకాల ఆదాయం రూ.26,970 మొత్తం రూ.88,012 ఆదాయం వచ్చిందని మైసమ్మ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, ఏవో రామ్ శర్మ లు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

సోమవారం | అక్టోబర్ 07, 2024 | www.navatelangana.com

అభివృద్ధితో ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు



నియోజకవర్గంలో ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయడంతో పాటు మహిళలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధితో నియోజకవర్గంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఐమాక్స్ లైట్లలను ప్రారంభించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్ మోతీ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. పలువురు మహిళలు మంచినీటి సమస్య, ఇంటి సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారు. వారి నుండి వినతులను స్వీకరించి ముఖ్యమంత్రి, మంత్రి, అధికారుల సహకారంతో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ కౌన్సిలర్ మోతి కుమార్, రాధ కృష్ణ, హబీబ్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యం కోసం చెంచుల

ఎదురుచూపులు



- ములుగు జిల్లా తరహాలో.. నల్లమల్లలో కంటైనర్ ఆస్పత్రి అవసరం
- జిల్లా కలెక్టర్ శ్రద్ధ చూపుతే చెంచులకు వైద్యం
- అచ్చంపేట ఏజెన్సీ ప్రజలు

నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల అటవీ ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం గిరిజన తండాలు, ఏజెన్సీ పల్లెలు అధికంగా ఉన్నాయి. రవాణా సౌకర్యం లేని ఆదివాసి గిరిజన తండాలు ఎన్ని ఉన్నాయి. నల్లమల్ల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచుల పరిస్థితి మరి దారుణంగా ఉంది. అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ చెంచుపెంట, బౌపూర్ చెంచుపెంట, రాంపూర్, మేడి మల్కల, పుల్లాయపల్లి చెంచుపెంట, ఈర్లపెంట, మేడి మొలకల, సంగిడి గుండాల, కొల్లంపెంట, కొమ్మెన్ పెంటలలో అదేవిధంగా మైదాన ప్రాంతాలలో కలిసి అధికారుల లెక్కల ప్రకారం 9,500 మంది చర్చి జనాభా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. అటవీ ప్రాంతంలో



నివాసం ఉంటే నాకు చెంచులకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న వటువర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే దిక్కు అత్యవసర సమయంలో వైద్యవందక చెంచులు చనిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. పాలకులు మారుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ అడవిలో నివసిస్తున్న చెంచులకు వైద్యం అందని ద్రాక్షంగానే మారింది. గర్భిణీలు ప్రసూతి సమయంలో ఎన్నో అవస్థలు పడుతుంటారు. పౌష్టికాహారం లోపంతో రక్తహీనతతో అనారోగ్యం బారిన పడుతుంటారు. భూమి మీద ప్రాణం ఉన్న ప్రతి జీవి తన జాతి అభివృద్ధి కోసం ఆరాటపడుతుంది . కానీ మనిషి సాటి మనిషి జాతి చెంచు జాతి అంతరించిపోతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదు. ములుగు జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఏజెన్సీ ప్రాంతాలల కంటైనర్ ఆస్పత్రులను ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల నివాసం ఉటున్నఆ దివాసులకు అత్యవసర సమయంలో వైద్యం అందుతుంది. ఇదే తరహాలో నల్లమల్ల అడవి ప్రాంతంలో ఏర్పాటు చేస్తే చెంతులకు వైద్యం అందుతుందని ఆయా చెంచుగడాల ప్రజలు భావిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నల్లమల్లలో కంటైనర్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ఏజెన్సీ ప్రాంతాలలోని చెంచు పెంటల ప్రజలు కోరుతున్నారు.

ఆటో కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి



- తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాదిల రామయ్య
- రవాణా రంగ ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట వెంటనే నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-కందనూలు

ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికు కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాదిల రామయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రవాణా రంగ కార్మికులు ఆర్థికంగా ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. వారికి ఇస్తామన్న నెలకు రూ.12వేల జీవనభృతి వెంటనే చెల్లించాలన్నారు. అనేక రకాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానంగా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ప్రవేశపెట్టడం వల్ల ఆటో రవాణా రంగ కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరొక మాట మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాలం గడుపుతుందన్నారు. అధికారంలోకి వస్తే ఆటో రవాణా రంగ కార్మికులను ఆదుకుంటామని నెలకు రూ.12వేలు జీవన భృతి కల్పిస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది మాసాలవుతున్న ఇప్పటివరకు కనీసం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులు అనేకమంది చనిపోతున్న ప్రభుత్వ మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల మరణాలకు కారణమవుతున్నదన్నారు. నిన్న ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చొప్పకట్ల పాలెం గ్రామానికి చెందిన పాపారావు ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ పది మాసాల కాలంలో ఆటో నడవక కుటుంబం గడవక ఆర్థిక ఇబ్బందులకులోనై ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక భార్యతో గొడవపడి రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఆత్మహత్యకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని మండిపడ్డారు. రాష్ట్రంలో 50 లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఆటో రవాణా రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోకపోగా అధిక చలాన్ల పేరుతో పోలీసుల వేధింపుల పేరుతో ఆటో కార్మికులు దినదిన గండంగా బ్రతుకుతున్నారన్నారు. వీరి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వ మాత్రం ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన హామీని గాలికి వదిలేసిందన్నారు. ఇప్పటికైనా ఆటో రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వ ఇచ్చిన మాట వెంటనే నిలుపుకోవాలన్నారు. వారికి జీవన భృతి రూ.12వేలు చెల్లించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆటో కార్మికులు ప్రమాదంలో మరణిస్తే వారికి రూ.10లక్షల ఇన్సూరెన్స్ చెల్లించాలని, మోటార్ వాహనాల చట్టాన్ని సవరించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, శివయ్య, బాలస్వామి, రామచంద్రం, సుభాష్, బాబా, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కొండా సురేఖ పర్యటన

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం ఉదయం 12గంటలకు హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్లు బయలుదేరి 12:50గంటలకు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకుంటారు. అనంతరం రోడ్డు మార్గాన ఉమామహేశ్వర దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన అచ్చంపేటకు చేరుకొని భోజనానంతరం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి పాల్గొని, సాయంత్రం 4:20గంటలకు హెలికాప్టర్ ద్వారా తిరిగి మెదక్ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్‌లకు గడువు పెంపు

నవతెలంగాణ-కందనూలు

2024-25 సంవత్సరానికి గాను అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో అడ్మిషన్‌లకు మరోసారి గడువు పొడిగించబడిందని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ మెండే అంజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15 వరకు ఆన్‌లైన్‌లో అడ్మిషన్ పొందాలని తెలిపారు. ఇంటర్ లేదా ఏదైనా రెండేళ్ల డిప్లొమా కోర్స్ పూర్తి చేసిన వారు డిగ్రీ దరఖాస్తుకు అర్హులని తెలిపారు. మరింత సమాచారం కోసం 7382929779 నంబర్‌ను లేదా కళాశాలలో సంప్రదించాలన్నారు. అదేవిధంగా 2వ, 3వ సంవత్సరం విద్యార్థులు అక్టోబర్ 15 వరకు అడ్మిషన్ ఫీజ్ చెల్లించాలన్నారు.

కిట్టమ్మ చెరువు మరమ్మత్తును చేపట్టాలి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామంలోని కిష్టమ్మ చెరువు అర్ధరాత్రి కురిసిన వాళ్లకు చెరువు కట్ట తెగిపోయింది. విషయం తెలిసినా పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్ ఆదివారం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి తెగిపోయిన చెరువు గండిని పూర్చి చెరువు మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. చెరువు కింద పంటలు వేసిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట కో-ఆప్షన్ నెంబర్ సలీం గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

జీవన మార్గాన్ని చూపించేదే బడి

- ప్రధానోపాధ్యాయులు జి నరహరి
- అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-తెలకపల్లి

జీవితాన్ని అమ్మ ప్రసాదిస్తే జీవన మార్గాన్ని భవిష్యత్తును పాఠశాల అందిస్తుందని ప్రధానోపాధ్యాయులు గోవిందు నరహరి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-207 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. 17 సంవత్సరాలుగా ఎక్కడెక్కడో స్థిరపడ్డ స్నేహితులు ఒక్కసారిగా కలుసుకోవడంతో యోగక్షేమాలు తెలుసుకొని ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు నరహరి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, రాజయ్య, మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, లాలూ, భగవంతు, గాలయ్యగౌడ్, శశికళ, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాని ఘనంగా నిర్వహించారు. 1997-98 పదో తరగతి విద్య సంవత్సర విద్యార్థులు అంతా కలిసి ఆత్మీయ సమ్మేళనని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాదాపు పదో తరగతి పూర్తయి 26ఏళ్లు పూర్తికావస్తుందని ప్రతి ఒక విద్యార్థి వివిధ రంగాలలో రాజకీ యాలలో వారు వారి ఆశయాల అనుగుణంగా ముం దుకుసాగారని మనందరం ఈరోజు ఇక్కడ కలవడం ఎంతో ఆనందకరమని బాగోద్వేగానికి గురయ్యారు. చిన్నప్పటి బాల్యం మరువలేనిదని ఆరోజుల్లో గడిపిన పాఠశాల జీవితం ఎంతో అమూల్యమైనదని ఆ బాల్యానికి తిరిగి వెళ్లడం సాధ్యం కానటువంటి విషయమని, ఏదేమైనా మనందరం మన జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మనవంతు సహాయ సహకారాలను కోరిన వారికి అందిస్తూ నిస్వార్థంగా జీవితంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నామనానరు.



అడవుల అభివృద్ధికి కృషి చేయాలి

- నేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటి

నవతెలంగాణ-అచ్చంపేట

జాతీయ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన నేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో అచ్చంపేట మండలం రంగాపూర్, బొమ్మనపల్లి గ్రామాలలో 1100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్జీవో రోటరక్లబ్ జూబ్లీహిల్స్ మెంబ రాంప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ప్రకృతిని మనం కాపాడితే మనల్ని పకృతి కచ్చితంగా కాపాడుతుందన్నారు. మానవ మనగడకు ప్రధాన వనరు చెట్లని గుర్తు చేశారు. పండ్ల మొక్కలు, రాగి, మర్రి, చింత, జువ్వి నేరేడు, ఎలుక, చీమచింత, మామిడి, సపోటా, బత్తాయి, దానిమ్మ, మేడి చెట్లు తదితర చెట్లు నాటారు. ఈ చెట్ల వల్ల ప్రకృతిలోని పక్షులకు, కోతులకు ఆహార ఏర్పడుతుందని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెట్లను నాటామన్నారు.



చెట్లు నేల పటుత్వాన్ని, భూసారాన్ని చక్కగా కాపాడతాయని,ప్రకృతికి అందాలను చేకూర్చడంలోను, వ్యవసాయంలోను చెట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, ప్రెసిడెంట్ జెట్టి రమేష్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు , జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్, బండి విజయకుమార్, పాతలావత్ గణేష్, బాలాజీ బిచ్చ నాయక్ తదితరులు ఉన్నారు.

9న కాన్షిరాం వర్ధంతిని జయప్రదం చేయండి : బీఎస్పీ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) కార్యాలయంలో పార్టీ నాయకులతో నూతన జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్ సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న బీఎస్పీ వ్యవస్థాపకులు, మాన్యవర్ కాన్సిరాం 18వ వర్ధంతి శాంతి సభను, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా ఉన్న సింగల్ విండో భవనం మీటింగ్ హాల్లో నిర్వహిస్తామని తెలిపారు. భారతదేశంలో బహుజన రాజకీయాలకు మాన్యవర్ కాన్సిరాం దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. అలాంటి గొప్ప మహనీయుడి వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవాలని, బహుజన సమాజ శ్రేయస్సు కోసం అందరం కలిసి పని చేయాలని పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, మాజీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ఇన్చార్జి కొత్తపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, కార్యదర్శి రామచందర్, తిమ్మాజిపేట మండల అధ్యక్షులు రాజు, తెలకపల్లి మండల అధ్యక్షులు బాలనాగులు, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.



న్యూ శ్రీకృష్ణ మెన్స్ బ్యూటీ పార్లర్ ప్రారంభం



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రాచకొండ గోపి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన న్యూ శ్రీ కృష్ణ ఏసీ మెన్స్ బ్యూటీపార్లర్‌ను ఆదివారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డితో పాటు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ పార్టీల పెద్దలు, ప్రజాసంఘాల నాయకులు, మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాలువ పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని సల్కరపేట తాండ దగ్గర కేఎల్ఐ కాలువలో చేపల వేటకు పోయిన గొల్ల కురుమ మేగల్(26) ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడి కొట్టుకొనిపోయి చనిపోయాడు. ఇంకా శవం దొరకలేదు. శవం కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు స్థానిక ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.

కొనసాగుతున్న దేవి శరన్న నవరాత్రులు

నవతెలంగాణ-వంగూరు



మండల కేంద్రంతో పాటు రంగాపూర్, పోల్కంపల్లి గ్రామాలలో ప్రతిష్టా పించిన దుర్గాదేవి శరణ్య నవరాత్రులలో భాగంగా ఆదివారం మహాలక్ష్మి అవతా రంతో ఉన్న దుర్గాదేవికి మహాలక్ష్మి అవతారంతో పాటు వివిధ అలంకరణలతో ముస్తాబు చేసి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రతి స్థాపించిన దుర్గాదేవి పూజ గెలవలాంబ మాత ఆలయ చైర్మన్ నకినమోని శేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో దుర్గాదేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ మహేష్, రాఘవేందర్, మధు, మహేష్, వెంకటేశు, నవీను, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల - నారాయణపేట
సోమవారం | అక్టోబర్ 07, 2024 | www.navatelangana.com

మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యం



- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిలాలు మరే విధమైన వేధింపులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహ హింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చే కూరుస్తారని సూచించారు. షీ టీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్త వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని , వారి వివరాలను గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

నేడు దండోరా సమావేశం

నవతెలంగాణ - గట్టు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ సంఘాల మండల కార్యవర్గ సమావేశాలను నిర్వహించాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. అక్టోబర్ 7వ తేదీన సోమవారం ఉద యం 10:30గంటలకు గట్టు మండలకేంద్రంలో నిర్వహించే సమావేశంలో ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని గట్టు ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు . అక్టోబర్ 9వ తేదీన జరగబోయే అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ విజయవంతం చేయుటకు జిల్లాలోని అన్ని అనుబంధ సంఘాల నాయకులు సమీక్ష జరుపాలని కోరారు. ఈ మండల కార్యవర్గ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ధన్వాడ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



నవతెలంగాణ - ధన్వాడ

స్పాన్సర్ గా బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ రెడ్డి

ధన్వాడ ప్రీమియర్ లీగ్ -2 సీజన్‌ను స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రీమియర్ లీగ్‌ను బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ రెడ్డి స్పాన్సర్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో వ్యవహరించి లీగ్‌ను దిగ్విజయం చేయాలని కోరారు.. తమ ఆహ్వానం మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యేకు బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాంచంద్రయ్య, ఉదయభాను, గోవేర్ధన్, మాకం సూరి, మల్లయ్య, శ్రీనివాసులు, నరహరి, మాధవరెడ్డి, రఘు, ఆర్గనైజర్స్ చక్రి, రవి, కురుమూర్తి గ్రామ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబాభవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - గట్టు

నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రంలోని అంబాభవానీ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నాలుగవ రోజు అమ్మ వారికి ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా పూలు నిమ్మకా యలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అంతేకా కుండా ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోని మహిళలు ఆలయ కమిటీ వారు గ్రామ స్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

కులవివక్షతపై 'సుప్రీం' తీర్పును స్వాగతిస్తున్నాం

- తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్



నవతెలంగాణ - గట్టు

కులవివక్షపై సుప్రీంకోర్టు తీర్పు సరైనదేనని, తీర్పును స్వాగతిస్తున్నామని కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఆదివారం ఒక్క పేర్కొన్నారు. జైళ్లలో కింది కులాల ఖైదీలతో మరుగుదొడ్లు కడిగించడం, అగ్రకులాల వారికి వంట - పనులు కేటాయించడం కుల వివక్షే అవుతుందని, జైలు మాన్యువల్స్ క్యాస్ట్ కాలమ్ను తొలగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీన్మార్ మల్లన్న టీం స్వాగతి స్తున్నదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా కిందికులాలను జైల్లో కూడా వివక్షకు గురి చేయడం చాలా సిగ్గుచేటని అ న్నారు. సుప్రీంకోర్టు తక్షణమే కులం అనే కాలమును తొలగించాలని చెప్పడం హర్షణీయమన్నారు. ఈ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు జోగులాంబ గద్వాల జిల్లా తీన్మార్ మల్లన్న టీం నుంచి కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్ఐసీ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శిగా..

బంగి రంగారావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎల్ఐసీ బ్రాంచ్ గద్వాల ప్రధాన కార్యదర్శిగా బంగి రంగారావు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఆదివారం గద్వాల బ్రాంచ్ కార్యాలయంలో 34వ వార్షిక జనరల్ బాడీ సమావేశానికి జోనల్ నాయకులు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మద్దిలేటి, సహాయ కార్యదర్శి గిరిధర్, యాదగిరి, ఆర్టీసీ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు కార్యక్రమానికి హాజరై ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బంగి రంగారావు బ్రాంచ్ ప్ర ధాన కార్యదర్శిగా 9 వ సారి ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు. తనపై నమ్మకం నుంచి తొమ్మిదో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రంగారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎల్ఐసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, బ్రాంచ్ మేనేజర్ శ్రీదేవి, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, బీఎస్ఎన్ఎల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాసవీమాత తులాభారం

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవీమాత కాత్యాయనిదేవిగా భక్తులకు దర్శనం మిచ్చారు. ఉదయం గణపతి ప్రార్థన, కలశపూజ, అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం తక్కెడ పళ్లెంలో ఒకవైపు వాసవీ మాతను, మరో పళ్లెంలో వచ్చిన భక్తులు నాణెములు, అరటి పళ్ళు, సేపల్లు , బెల్లంతో భక్తితో అమ్మవారిని కొలుస్తూ తులాభారం నిర్వహించారు.అనంతరం బతకమ్మ, నెమలి వాహనంపై అమ్మవారు కొలువయ్యారు. అనంతరం వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, చిన్నారులు, పెద్దలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మల్దకల్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన కె. జనార్దన్‌కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.5 లక్షల ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథా లయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ శ్రీను, మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి, నాయకులు చక్రధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రామాంజనేయులు దౌలన్న, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'జామిలి' ఎన్నికలను వ్యతిరేకించండి

- సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారతదేశ రాజ్యాంగానికి ప్రజాస్వామ్య స్ఫూర్తికి దేశ సార్వభౌమత్వానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జమిలీ ఎన్నికల విధాన నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు , మేధావులు, సామాజిక ప్రజా సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంప్రదింపులు జరగ కుండా ఏకపక్షంగా రామ్నాథ్ కోవిద్ కమిటీ సిఫా రసులు ఆమోదించి కేవలం అభిప్రాయాన్ని చెప్పమని పార్టీ లను కోరడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శ నమని విమర్శించారు.జమిలి ఎన్నికల వల్ల అర్ధాంతరంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికైన ప్రభుత్వాలను రద్దు చేయడం జరుగుతుందని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కుప్ప కూల్చే అధికారం కేంద్రానికి ఎక్కడిదని విమర్శించారు. ప్రజల చేతిలో ఉన్న మీ సార్వభౌమాధికారాన్ని కేంద్రం తన ఆధీ నంలోకి తీసుకోవడం రాజ్యాంగ వ్యతిరేకమని విమర్శి ం చారు. అనేక కులాలు, మతాలు , ఆచార , వ్యవహారాలు , వి భిన్న సంస్కృతులు కలిగిన భారత దేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రపంచంలోనే నాలుగు లక్షల కోట్ల డాలర్లతో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారతదేశానికి కేవలం ఎన్నికల ఖర్చు ఎక్కువ అవుతుందని జమిలీ ఎన్నికలకు వెళ్లడం విడ్డూరమని, గత పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ పెట్టిన ఖర్చు కేవలం 15శాతం మాత్రమేనని, పెట్టుబడిదారి పార్టీలు 85 శాతం ఖర్చు పెడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందని నిలదీశారు. దేశంలో సంపద కేంద్రీకరణ పెరిగి పోతుందని , ఇది దేశంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలకు కారణమవుతుందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత కాలం అసమానతలు సహజమని అసమానేతలు తొలగించాలంటే సమాన అవకాశాలు, సంపద కేంద్రీకరణ, సామ్యవాద సమాజ స్థాపన ఎర్ర జెండాతోనే సాధ్యమని, ఆ దిశగా కార్మిక వర్గం పోరాటాలకు కంకణ బద్ధులవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ,

రాష్ట్ర నాయకులు మమత , జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ , నాయ కులు తిమ్మప్ప, బాల కృష్ణ, తిరుమలేష్, బిమేష్, మజ్జిగ ఆంజనేయులు, విష్ణు, నరేష్, రామాంజనేయులు, వెంకటేష్, మహేష్, బాబాన్నా తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఆదేశాలు బేఖాతర్





నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల గ్రామాల ప్రజలు ఆటోలు, టాటా ఏసీ, టాటా సుమోలలో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతంపాఠశాలలకు దసరా సెలవులు ఉన్నందున పెద్దవారితో పాటు (విద్యా ర్థులు) పిల్లలు పొలాలలో పనులకు వెళ్తున్నారు. పరిమితికి మించి ఆటోలు, టాటా ఏసీలలో టాటా సుమోలలో ప్రయాణిస్తున్న సంబంధిత అధికారులు పట్టించు కోకపోవడం విడ్డూరం. జిల్లా కేంద్రం మీ దుగా వివిధ గ్రామాలకు పోలీస్ స్టేషన్ ముందు ప్రయాణిస్తున్న ఎవరూ పట్టించుకోకపోవడం,ఆర్టీవో అధికారులు వాహనాలను తనిఖీ చేయకపోవడం కొసమెరుపు. కొన్ని సందర్భాలలో పరిమితికి మించి ప్రయాణిస్తున్న వాహనాలు పల్టీలు కొట్టి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు లేకపోలేదు. అయినా కూడా సంబంధిత అధికారులు ఉదయం పూట పొలాలలో పత్తి పనులకు కూలీలు వెళ్తుంటే పర్యవేక్షణ కరువైందని పట్టణ వాసులు వాపోతున్నారు. జరగరాని సంఘటన ఏదైనా జరిగితే.. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టే చందంగా ఉంటుందని నానుడి నిజమ వుతుందని ప్రజలు చర్చించు కుంటు న్నారు. అధికారులు ఉదయం వెళ్లే వాహ నాలను క్షుణ్ణంగా పరిశీలించాలని స్థానికులు, ప్రజలు కోరు తున్నారు. ఆర్టీవో అధికారులు నామమాత్రంగా తని ఖీలు చేపట్టి వదిలివేయడంవల్లే ఇలాంటి సంఘ టనలు కొనసాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. ఇదే అదునుగా భావించి వాహనదారులు తమ స్వలాభాల కోసం వాహ నాలలో పరిమితికి మించి ప్రజలను తరలి స్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉద యం సమయాలలో చౌరస్తాలలో తనిఖీలు నిర్వహిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరు తున్నారు.

మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - నారాయణపేట

సమాజ సేవలో డాక్టర్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తారని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికరెడ్డి అన్నారు. ప్రజల ఆరోగ్యం కాపాడే డాక్టర్లపై కొందరు భౌతిక దాడులకు పాల్పడం దురదృష్టకరమని ఎమ్మెల్యే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్‌లో టి ఎక్స్ హాస్పిటల్ హైదరాబాద్ , లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పిడియాట్రిక్ కార్డియాక్ స్క్రీనింగ్ శిబిరం ,మెగా హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, డాక్టర్లు సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్నరన్నారు. నేను కూడా ఒక డాక్టర్ నే నని, డాక్టర్లు అందరు సేవా భావంతోనే పని చేస్తారన్నారు. ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేయడమే కాకుండా డాక్టర్‌గా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని పేర్కొన్నారు. వరుసగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్న లయన్స్ క్లబ్, టి ఎక్స్ హాస్పిటల్ వారిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య సేవలు అందించిన డాక్టర్లను శాలువాతో సన్మానించి, మెమెంటోలను అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ భట్టడ్, అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, భీమయ్య గౌడ్, లయన్స్ సభ్యులు ఆత్మరాం, భీంచందర్ గౌడ్, రవికుమార్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణు గోపాల్, సరాఫ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ సలీం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా ఈదన్న..





నవ తెలంగాణ - అలంపూర్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) పార్టీ అలంపూర్ మండల కార్యదర్శిగా జీకే ఈదన్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జీ .రాజు, రేపల్లె దేవదాసు తెలిపారు. ఆదివారం సీపీఐ(ఎం) అలంపూర్ మండలం మహాసభ కేవీపీఎస్ కార్యాలయంలో మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అలంపూర్ మండలంలో గడిచిన మూడేళ్ల పోరాటాన్ని సమీక్షించి, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేశామన్నారు. అలంపూర్ మండలంలోని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళనలు చేస్తామని, అలంపూర్ మున్సిపాలిటీలో కందకం పూడ్చాలని, వరద బాధితులకు ఇండ్ల స్థలాలు చూపించాలని, వార్డుల్లో సీసీ రోడ్లు, వీధి స్తంభాలు, సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మించాలని, అలంపూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటం చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఏడు మందితో పార్టీ మండల కమిటీ వేయడం జరిగిందని, మండల కార్యదర్శిగా జీకే ఈదన్న, మండల కమిటీ సభ్యులు నరసింహ, మధు, రఫీ, రాజు, వెంకటస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ నెల 25, 26 తేదీలలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరగనున్న పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలకు ప్రతినిధులుగా ఎన్నికైన వారు తప్పక జిల్లా మహాసభలకు హాజరు కావాలని కోరారు. అంతకుముందు పార్టీ మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడారు. ఈ సమావేశంలో పార్టీ సభ్యులు మౌలాలీ, అయ్యప్ప, నరసింహ, రహీం, వెంకట్రాముడులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలేకుండా.. మాంసం విక్రయాలు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణంలో గత కొన్ని నెలల నుంచి మాంసం విక్రయదారులు తమ ఇష్టానుసారంగా మేకలను, గొర్రెలను వధిస్తూ నాణ్యత లేని మాంసాన్ని విక్రయిస్తున్నారు. గత నెలలో కురిసిన వర్షాలకు రోగాల బారిన పడా గొర్రెలను, మేకలను మాంసం విక్రయదారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి పశువైద్యాధికారుల పర్యవేక్షణ లేకుండా రోగాల బారిన పడిన గొర్రెలను మేకలను వధించి ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. నాణ్యతలేని మాంసాన్ని కొనుగోలు చేసిన వ్యక్తులు అది తినిన తర్వాత పలు రోగాల బారిన పడుచున్నారు. కిందిగేరిలో ఒక మాంసం దుకాణంలో నాణ్యతలేని జీవాలను శనివారం రాత్రి సమయాలలో వధించి ఆ మాంసాన్ని రాత్రి మొత్తం ఇళ్లలో ఫ్రిడ్జ్‌లో ఉంచి



ఆదివారం ఉదయం అమ్మకానికి తీసుకొని వస్తున్నారు. ఇదేమని కొందరు ప్రశ్నిస్తే మాంసం విక్రయదారులు సరైన సమాధానం చెప్పక దాటవేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులకు తెలపడంతో ఆయన అక్కడకు చేరుకొని వధించిన గొర్రెల, మేకల తలలు, కాళ్లను పరీక్షించారు. చల్లగా ఉండటంతో మాంసం విక్రయ దారిని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ విధంగా పునారా వృతమైనచో జరిమానలు విధిస్తామని తెలిపారు. ఫ్రిడ్జ్‌లో ఉంచిన మేక గొర్రెల తలలు కాళ్లను అక్కడి నుంచి తీసివేయించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ అక్కడకు చేరుకోవడంతో మాంసం కొనుగోలుదారులు సంతోషం వ్యక్తం చేశారు. మునిసిపల్ అధికారులు పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

అండన్‌వాడీ సిబ్బంది..

సమయపాలన పాటించాలి



- ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి అంగన్వాడీ సెంటర్‌లలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించి కొనసాగించాలని పులిమామిడి సెక్టర్ ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత అన్నారు. ఆదివారం నవ తెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌లో పని విధానం మంచిగా ఉందని ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్లను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు ప్రతి నెల హెల్త్ చెకప్ కార్యక్ర మంలో బాగంగా పరీక్ష లు చేయించడంతో పాటు వైద్యుల సూచనలు, సల హాలు తీసుకోవటం జరుగుతుందన్నారు. మండలంలోని ఎర్గట్ పల్లి గ్రా మంలో ప్రైమరీ స్కూల్‌ను పెయింట్ (కలర్) వేయించే పనులు పూర్త య్యాయని పేర్కొన్నారు. అవుసలోని పల్లి ,ఎర్గట్‌పల్లి , లక్ష్మీపల్లి , పులిమామిడి మో గ్దంపూర్ , ఎడవెల్లి తదితర గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్ లలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కిచెన్ గార్డెన్‌లో అయినా కూరగాయలను అంగన్వాడీ సెంటర్‌లలో ఉపయోగించుకుంటున్నారన్నారు.

నవతెలంగాణ : మీ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి.. ఎన్ని సెంటర్లు ఉన్నాయి..?

సూపర్‌వైజర్ : పులిమామిడి సెక్టర్ పరిధిలో ఏడు గ్రామాలు ఉన్నాయి. వాటిలో 21 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి. అదనంగా పెద్దజట్రం సెక్టర్‌పరిధిలో నాలుగు గ్రామాలకు గాను 10 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి.

నవతెలంగాణ:ఎంతమంది పిల్లలు ,బాలింతలు, గర్భిణులు ఉన్నారు..?

సూపర్‌వైజర్ : 144 మంది గర్భిణులు, 14 మంది బాలింతలు, నుంచి మూ ు సంవత్సరాలువయసు పిల్లలు 686. మూడు నుంచి ఆరు సంవత్సరాలు పిల్లలు 419 ఉన్నారు.

నవతెలంగాణ : ఎలాంటి పౌష్టికాహారం సరఫరా అవుతుంది.. ?

సూపర్‌వైజర్ :బియ్యం, పప్పు , నూనె, గుడ్లు , బాలమృతం, బాలామృతం ప్లేస్ మురుకులు తదితర పౌష్టికారం సరఫరా అవుతుంది. ఏడు నెలల నుంచి మూడేళ్లపిల్లలకు వారి ఇంటికి 16 గుడ్లు బాలామృతం ఇవ్వడం జరుగుతుంది.

నవతెలంగాణ: విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి..?

సూపర్‌వైజర్ : విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిడీలు లేవు. అందరి సహకారంతో పనులు చేయటం జరుగుతుంది.

నవతెలంగాణ : అంగన్వాడీ సెంటర్‌ల సమయపాలన ఎప్పుడు..?

సూపర్‌వైజర్:అంగన్వాడీ సెంటర్‌లు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతున్నాయి.

నవతెలంగాణ : మీ పరిధిలో అంగన్వాడీ టీచర్ , ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయా..?

సూపర్‌వైజర్ : పులిమామిడి సెక్టర్లు లో ఆరు ఆయా పోస్టులు అంగన్వాడీ హెల్పర్) , మోగ్దంపూర్ గ్రామంలో రెండు, అవుసలోని పల్లి గ్రామంలో ఒకటి, బిజ్వార్ గ్రామంలో ఒకటి , పులిమామిడి ఒకట, ఎడవెల్లిలో ఒకటి, అంగన్వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పెద్దజట్రం సెక్టర్ పరిధిలో రెండు టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నాయి. వాటిలో తిప్రస్ పల్లిలో ఒకటి, నిడుగుర్తిలో ఒక టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నాయి.

నవతెలంగాణ : ఎన్ని సెంటర్లకు సొంత భవనాలు ఉన్నాయి.. ?

సూపర్‌వైజర్ : ఐదు సొంత భవనాలు ఉన్నాయి. 10 అదే లేని భవనాలు ఉన్నాయి. ఆరు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి.

నవతెలంగాణ : ఎన్ని రోజులకు ఒకసారి సెంటర్లను పర్యవేక్షిస్తారు..?

సూపర్‌వైజర్ : ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేయడం జరుగుతుంది. టీచర్లకు సూచనలు సలహాలు చేయడం జరుగుతుంది.

నవతెలంగాణ : అంగన్వాడీ సెంటర్‌లలో పని విధానం ఎలా ఉంది.. ?

సూపర్‌వైజర్ :అంగన్వాడీ సెంటర్లలో పని విధానం మెరుగ్గా ఉంది. అంగన్వాడీ సెంటర్ టీచర్ల పని మంచిగా ఉంది. ఎక్కడైనా పని సరిగ్గా లేదని తేలితే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

నవతెలంగాణ : కూరగాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయా.. ?

సూపర్‌వైజర్ : గత నెలలో వెజిటేబుల్ బిల్స్ వేయడం జరిగింది. ఎలాంటి బిల్ పెండింగ్‌లో లేవు.

నవతెలంగాణ : మీరు ఇచ్చే సూచనలు ఏమిటి. ?

సూపర్‌వైజర్ : ప్రతి సెంటర్ సమయపాలన పాటించి కొనసాగించాలని సూచించారు. టీచర్లకు వేరే పనులు అప్పగించకుండా పని భారం తగ్గి ప్రైమరీ స్కూల్‌లు మరింత మెరుగుపడుతాయి.

అంబాత్రయ క్షేత్రంలో సేవలు చేస్తే ..

అన్ని పుణ్యక్షేత్రాలలో చేసినంత పుణ్యం

- క్షేత్ర పీఠాధిపతి ఆదిత్య పరశ్రీస్వామి



ఊట్కూర్ :

ఈ అంబాత్రయ క్షేత్రంలో సేవలు చేసి అన్ని పుణ్యక్షేత్రాలలో చేసినంత పుణ్యం లభిస్తుందని ఆదిత్య పరశ్రీ స్వామీజీ అన్నారు . నవరాత్రుల్లో భాగంగా మండ లంలోని బిజ్వార్ గ్రామంలో అంబా త్రయ క్షేత్రంలో ఆదిత్య పరశ్రీ స్వామీ జీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు 108 అఖండ జ్యోతులు, 74 రకాల హార తులు, బ్రహ్మ ముహూర్తంలో దేవి అష్టోత్తర శతనామ కళాశభిషేకలు జరుగు తాయి. నాలుగవ రోజు ఆదివారం అమ్మవారు కుష్మాండ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం శతాచండీ హోమం , లక్ష తులసి దళార్చన చేశారు. ప్రతిరోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో దాండియా నృత్యాలతో స్వామీజీ నృత్యం చేస్తూ చిన్నారులను భక్తులను ఉత్తేజపరిచారు. భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం, స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.